క్లుప్తంగా

పీడిత ప్రజల గొంతుక జానకిరాములు

ఆత్మకూర్ (ఎస్) : పీడిత ప్రజల గొంతుక జలగం జానకిరాములు(జెన్ను) అని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్ అన్నారు. బుధవారం జలగం జానకిరాములు (జెన్ను) జయంతి సందర్భంగా కందగట్ల గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు జలగం జానకి రాములు పేదల పక్షాన పోరాడిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు బండి రవి, కందాల వెంకటరెడ్డి, దండి ప్రవీణ్, కొల్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్

అర్వపల్లి : మండల పరిధిలోని పర్సాయపల్లి బీఆర్ఎస్ నాయకుడు మరిపల్లి నాగయ్య ఇటీవల అకాల మరణం చెందారు. దీంతో మృతుడి కుటుంబీకులను బుధవారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పరామర్శించారు. అనంతరం నాగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, బొడ్డు రామలింగయ్య, కొప్పుల భరత్‌రెడ్డి, పందిరి యుగంధర్, మిర్యాల వెంకన్న, తోట నర్సయ్య, తొట్టె లింగయ్య, గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

తిరుమలగిరి : తొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో 539 మార్కులు సాధించిన చెరుకు శృతి, 501 మార్కులు సాధించిన బసమల్ల ప్రార్థనను గురువారం పాఠశాల పూర్వ విద్యార్థులు, అభ్యుదయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఐ.శాంతయ్య మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పుల్లయ్య, వెంకన్న, సోమ నారాయణ, అభ్యుదయ సమితి అధ్యక్షుడు నీరటి ప్రవీణ్, పోరెండ్ల లక్ష్మయ్య, రవి, యాదగిరి, గొడుగు రమేష్, ఉపాధ్యాయులు సైదులు, వెంకటేశ్వర్లు, వెంకటి, వీరన్న, గ్రామ కార్యదర్శి యాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లు ఆక్రమించవద్దు



ఆక్రమణలు తొలగిస్తున్న పోలీసులు

తిరుమలగిరి : రోడ్ల ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు నిర్వహించవద్దని, ఫుట్‌పాత్‌లు ఆక్రమించవద్దని నాగారం సీఐ రఘువీర్ రెడ్డి కోరారు. బుధవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో సూర్యాపేట- జనగామ, మోత్కూర్- తొరూర్ ప్రధాన రహదారులపై ఉన్న వ్యాపారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. రోడ్లపై వ్యాపారాలు నిర్వహించడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలిగి ప్రమాదాలు చోటుచేసుకుంటాయని తెలిపారు. ఆక్రమణలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, ఎస్ఐ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్, శోభ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్‌పై అవగాహన

అర్వపల్లి : వరికి ప్రత్యామ్నాయంగా రైతులు ఆయిల్‌పామ్ తోటలను సాగుచేయాలని ఏఈఓ నేరెళ్ల సత్యం కోరారు. కుంచమర్తి గ్రామంలో బుధవారం ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లింగయ్య, పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ జూనియర్ మేనేజర్ శశికుమార్, క్షేత్రసహాయకుడు రంగు ముత్యంరాజు, రైతులు ఉగ్గం లింగరాజు, గౌస్, భాస్కర్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

బడిబాట ప్రచారం

తుంగతుర్తి : ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని హెచ్‌ఎం చిత్తలూరి వెంకట్రామనాధమ్మ అన్నారు. బుధవారం వెంపటి ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలకుర్తి ఎల్లయ్య, మల్లెపాక రవీందర్, అనిల్ పాల్గొన్నారు.

నూతనకల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయుడు శివయ్య అన్నారు. బుధవారం పెదనెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చవగాని వెంకటయ్య, కె. హరికృష్ణ పాల్గొన్నారు.



వెంపటిలో ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం



తిరుమలగిరిలో చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



నూతనకల్ : యడవెల్లిలో జైభీమ్ పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం తిరుమలగిరిలోని క్యాంపు కార్యాలయంలో తుంగతుర్తి నియోజకవర్గంలోని 9 మండలాలకు 94 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ టౌన్ శాఖ అధ్యక్షుడు పేరాల వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జమిలాల్, అబ్బాస్, సుధాకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులపై ఉందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పదవ తరగతి ఫలితాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 549 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సున్నపోజు సోమయ్య, వెంకన్న, జానయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

చెక్ డ్యామ్ పనులకు శంకుస్థాపన..

నూతనకల్ : జలాలు వృథాగా పోకుండా అడ్డుకట్ట వేసి భూగర్భజలాలను అభివృద్ధిపర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం తాళ్లసింగారం గ్రామ శివారులో తెట్టి వాగుపై రూ.3కోట్ల 48లక్షల వ్యయంతో నిర్మించే చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ కమిటీ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, పసుల అశోక్ యాదవ్, ఎలిమినేటి కృష్ణప్రశాంత్, కొంపెల్లి మల్లారెడ్డి, వల్లమల్ల జయాకర్ పాల్గొన్నారు.

రాజ్యాంగ విధ్వంసానికి బీజేపీ కుట్ర

భారత రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి బీజేపీ కుట్ర చేస్తోందని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. బుధవారం యడవెల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ, జైబాపు, జైభీమ్ మండల కన్వీనర్ నకిరేకంటి మధు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం..

నాగారం : గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20లక్షల వ్యయంతో చేపడుతున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.మారయ్య, పంచాయతీరాజ్ డీఈఈ బాబురావు, కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, నాయకులు కడియం పరమేశ్వర్, పానుగంటి నర్సింహారెడ్డి, గుంటకండ్ల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

పంట భూములకు 'ఉపాధి' బాటలు



పర్సాయపల్లిలో పనులు చేస్తున్న కూలీలు



అడివెంలలో..

- ఉపాధిహామీ పథకం ద్వారా పనులు

అర్వపల్లి : పంట పొలాలకు వాహనాలు వెళ్లడానికి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో రోడ్లను నిర్మిస్తున్నారు. జాజిరెడ్డిగూడెం మండలంలోని అడివెంల గ్రామ ఎస్సీకాలనీ నుంచి తిమ్మాపురం గ్రామానికి డొంకదారి అధ్వానంగా ఉండగా ఉపాధి పథకం నిధులు రూ.9.51 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. అలాగే పర్సాయపల్లిలో పొలంబాటకు రూ.9లక్షలు మంజూరు కాగా పనులు పూర్తిచేశారు. ప్రస్తుతం కొమ్మాలలో రూ.5.09 లక్షలు, బొల్లంపల్లిలో రూ. 9లక్షలు, జాజిరెడ్డిగూడెంలో రూ. 9లక్షల చొప్పున నిధులతో పొలందారుల నిర్మాణం జరుగుతోంది. అయితే 10 మీటర్ల వెడల్పుతో నిర్మించే దారులకు ఇరువైపులా కందకాలు తవ్వి మొరం పోస్తున్నారు. ఈ బాటల నిర్మాణంతో రైతులు తమ పంటలను వ్యవసాయ భూముల వద్ద నుంచి వాహనాలలో సులభంగా రవాణా చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. కూలీలకు కూడా ఈ పనులతో ఉపాధి దొరుకుతుంది.

పొలాల వెంట దారి వేశారు



అడివెంల నుంచి తిమ్మాపురం వరకు పొలాల వెంట డొంకను ఉపాధి పథకంలో రోడ్డుగా మార్చారు. దీంతో ఈ దారి వెంట ఉన్న రైతులకు పొలాల వద్దకు వెళ్లడానికి ఇబ్బంది తీరింది. ఈ దారిలో నిత్యం వందలాది మంది రైతులు వెళ్తుంటారు.

- బింగి లింగయ్య, రైతు, తిమ్మాపురం

రైతులు వినియోగించుకోవాలి



మండల వ్యాప్తంగా ఉపాధి పథకంలో పంట పొలాలకు బాటలు నిర్మించే పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే రెండు గ్రామాలలో పనులు పూర్తికాగా మిగిలిన గ్రామాలలో పనులు జరుగుతున్నాయి. ఈదారులు రైతులకు ఎంతో ప్రయోజనకరంగా మారాయి.

- సీహెచ్.ఉపేందర్, ఏపీఓ

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



తుంగతుర్తి : చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అర్వపల్లి : సీఎం సహాయనిధి పేదలకు వరమని కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి అన్నారు. జాజిరెడ్డిగూడెం, తిమ్మాపురం, పర్సాయపల్లి, లోయపల్లి తదితర గ్రామాలకు చెందిన 16 మందికి ఎమ్మెల్యే మందుల సామేల్ ద్వారా మంజూరైన రూ.6,63,500 సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, మాజీ సర్పంచ్ జీడి వీరస్వామి, దల్వాయి శ్రీధర్, మాదగాని విక్రం, సూరారపు వెంకటాద్రి, పంది యాదగిరి, చిరంజీవి పాల్గొన్నారు.

తుంగతుర్తి : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని 18 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తుంగతుర్తి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండారాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన అజయ్, కుంచర్ల ప్రవీణ్ రెడ్డి, మాచర్ల అనిల్, అబ్బగాని సత్యనారాయణ, గుండగాని సుధాకర్ పాల్గొన్నారు.

నాగారం : సీఎం సహాయనిధిని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు జాజుల వీరయ్య అన్నారు. నాగారం మండల కేంద్రానికి చెందిన ఎడ్ల రాధిక, కన్నెబోయిన రమేష్‌లకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మంగదుడ్ల దశరథ, కదారు సుజాత, కదారి సోమయ్య, చిప్పలపెల్లి ఉపేందర్, కొలిపాక సాయికుమార్, లింగమల్లు, ఎల్క శ్రీను, దున్నపోతుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన



రాస్తారోకో చేస్తున్న రైతులు

తిరుమలగిరి : ధాన్యం కొనుగోలు చేయాలని తిరుమలగిరిలోని కొనుగోలు కేంద్రం వద్ద రైతులు బుధవారం ఆందోళన చేపట్టారు. తిరుమలగిరి- మోత్కూరు రోడ్డుపై రాస్తారోకో చేశారు. 20 రోజులు దాటినా కొనుగోళ్లు సరిగా జరగడం లేదని, కాంటాలైన బస్తాలు ఎగుమతి చేయడం లేదని తెలిపారు. దీంతో కొనుగోలు కేంద్రం వద్దకు తిరుమలగిరి తహసీల్దార్ హరిప్రసాద్, ఎస్ఐ వెంకటేశ్వర్లు చేరుకొని ధాన్యం కాంటాలు వేగవంతం అయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చి ఆందోళన విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్ పాల్గొన్నారు.

కక్షలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు

మద్దిరాల : కక్షలతో నేరాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఏఆర్ ఏఎస్పీ జనార్దన్‌రెడ్డి, ఎస్ఐ వీరన్న అన్నారు. బుధవారం మండల పరిధిలోని గోరెంట్ల గ్రామంలో ఎస్ఐ వీరన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యువత మద్యం, డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. బాగా చదువుకొని గ్రామానికి మంచి పేరు తేవాలని తెలిపారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లయ్య, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఆర్ ఏఎస్పీ జనార్దన్‌రెడ్డి

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

చివ్వెంల : యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూర్యాపేట ఏఆర్ డీఎస్పీ మట్టయ్య అన్నారు. బుధవారం రాత్రి కుడకుడ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా భరోసా సమావేశంలో మాట్లాడారు. మంచి నడవడిక కల వారికి ఫ్రెండ్లీ పోలీసుగా ఉంటామని తెలిపారు. చెడు వ్యసనాలకు, అసాంఘిక కార్యకపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజశేఖర్, ఎస్ఐ కనకరత్నం, హెడ్ కానిస్టేబుల్ సుధీర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

ఆత్మకూరు (ఎస్) : 'తేమ సాకుతో మిల్లర్ల దగా' శీర్షికన బుధవారం సాక్షిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఏపీఎం మంజుల, సీసీ సుధాకర్ మండల పరిధిలోని పాతర్లపహాడ్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లు ఏదో ఒక సాకుతో ధాన్యాన్ని తరుగు కింద దోచేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి లోడుకు 5 నుంచి 6 క్వింటాలు ధాన్యాన్ని తరుగు కింద తీసుకుంటున్నారని తెలిపారు. మిల్లర్ల ఆగడాలను అరికట్టి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఏపీఎం మంజుల మాట్లాడారు. కేంద్రంలోని ధాన్యాన్ని సక్రమంగా కాంటాలు వేసి పంపించాలని నిర్వాహకులకు సూచించారు. మిల్లర్ల తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. తూకాలు, తేమ, తాలు విషయంలో రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా, ఆ నష్టాన్ని కేంద్రాల వారే భరించాలని ఆదేశించారు.

సైన్యానికి మద్దతుగా ర్యాలీ

ఆత్మకూర్ (ఎస్) : పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడులకు ప్రతీకారంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఆక్రమిత కశ్మీర్, పాకిస్తాన్‌లో ఉగ్రవాదుల స్థావరాలపై జరిపిన దాడులకు మద్దతుగా ఆత్మకూరు మండల కేంద్రంలో గ్రామస్తులు, యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. జై జవాన్, భారత్ మాతాకీ జై అంటూ నినదించారు. జాతీయ జెండాలు చేతబట్టి కొవ్వొత్తులతో ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పందిరి మాధవరెడ్డి, డేగల శ్రీనివాస్, గుండ కృష్ణమూర్తి, జలగం మల్ల య్య, గుండ్ల లింగయ్య, గిలకత్తుల ప్రవీణ్, బైరెడ్డి పోతన్ రెడ్డి, రాచమల్ల శ్రీకాంత్, పగిడి ఎల్లయ్య, దాసరి పరమేష్, గుణగంటి సతీష్, ఈదుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల స్పెషల్ డ్రైవ్

అర్వపల్లి : అర్వపల్లి వైజంక్షన్‌లో బుధవారం పోలీసులు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని ఏడు బైకులను సీజ్ చేశారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి జరిమానా విధించారు. మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది మహేష్, శ్రీను, రవి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం



పూజలో పాల్గొన్న స్వర్ణకారులు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : పట్టణంలోని అలంకార్ రోడ్డు సమీపంలో పట్టణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 18వ ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడారు. కాలజ్ఞాన తత్వాలను బోధించిన యోగి, సంఘ సంస్కర్త వీరబ్రహ్మేంద్రస్వామి అని అన్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానంలో రాసిన ఎన్నో విషయాలు నేడు నిజమవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలలో జిల్లా స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు తొగిటి మురళి, పట్టణ అధ్యక్షుడు ఆకారపు పరిపూర్ణాచారి, రాష్ట్ర సలహాదారులు నారాయణదాసు రామాచారి, పట్టణ ప్రధాన కార్యదర్శి నారాయణదాసు నరసింహాచారి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాణాల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి అనుముల బ్రహ్మాచారి, నాయకులు తాడూరి నరసింహాచారి, తంగెళ్లపల్లి నరసింహాచారి, తొగిటి భార్గవాచారి, దాసోజు సుధాకర్, వుల్లి సుధాకర్, కందుకూరి రమేష్, భాస్కరాచారి, శంకర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీమాత జయంతి వేడుకలు



అలంకారంలో వాసవీ మాత



తాళ్లగడ్డ(సూర్యాపేట) : వేడుకలకు హాజరైన భక్తులు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : శ్రీవాసవీ మాత జయంతి వేడుకలను పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుడు సోను శుక్ల ఆధ్వర్యంలో శ్రీవాసవీ మాత, శ్రీగణపతి, శ్రీనగరేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు 108 కలశములచే పంచామృత అభిషేకం నిర్వహించారు. 102 ఆర్య వైశ్య గోత్రీకులచే ప్రత్యేక కుంకుమార్చన పూజ చేశారు. వాసవీ మాత పారాయణం, శ్రీలలిత మాత పారాయణం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, మండపారాధన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. 102 ప్రసాదాలు, 102 మంగళహారతులతో అమ్మవారిని కీర్తిస్తూ పాటలు పాడారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు సింగిరికొండ సురేందర్, ఈగ వెంకటేశ్వర్లు, కోశాధికారి పోలా రాధాకృష్ణ, కమిటీ సభ్యులు సింగిరికొండ రవీందర్, మీలా వాసుదేవరావు, తోట శ్యాం ప్రసాద్, గుండా శ్రీధర్, తల్లాడ సోమయ్య, ఈగ రామయ్య, పాలవరపు రాంమూర్తి, చిలుకల శ్రీనివాస్, భక్తులు బిక్కుమల్ల కృష్ణ, పబ్బతి వేణుమాధవ్, బచ్చు పురుషోత్తం, మిట్టపల్లి రమేష్, స్వాతి పాల్గొన్నారు.

సమాజ సేవే లక్ష్యంగా పలు కార్యక్రమాలు..

సమాజ సేవే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వాసవీ వనితా క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి అన్నారు. ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవీ మాత జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో సుమారు 500 మంది పేదలకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ బికుమల్ల కృష్ణ, ఆర్‌సీ తొనుకునూరి సంతోష్, జేడీసీ బుద్ధ శ్రీనివాస్, గోసేవ డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జ్ మిట్టపల్లి రమేష్, ఆర్‌సీ గుమ్మడవెల్లి శ్యాంసుందర్, యామ సంతోష్, శ్రీరంగం, రాము తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి జయంతిని వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో నిర్వహించిన ఈ వేడుకల్లో అర్చకుడు కాటూరి రామాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఈగ దయాకర్ గుప్తా, తాటికొండ సీతయ్య, పోలవరపు సంతోష్, బండారు దయాకర్, తల్లాడ కేదారి, బండారు నాగన్న, ఈగ నాగన్న, ఈగ శ్రీను, ఈగ లక్ష్మయ్య, గోపారపు సత్యనారాయణ, బండారు వినయ్, వాసవీ వనితా క్లబ్ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



తాళ్లగడ్డ : కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు



తుంగతుర్తి : పూజలో పాల్గొన్న భక్తులు

9న భీంరెడ్డి నరసింహారెడ్డి వర్ధంతి సభలు

సూర్యాపేట అర్బన్ : ఈ నెల 9న భీంరెడ్డి నరసింహారెడ్డి వర్ధంతి సభలు నిర్వహిస్తున్నట్లు ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎన్ వర్ధంతి కార్యక్రమాలను సూర్యాపేట, దాచారం ఎక్స్ రోడ్డు, కొత్తగూడెం, తుంగతుర్తి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తుంగతుర్తిలో బీఎన్ స్థూపం ఆవిష్కరణ సభ ఉంటుందని తెలిపారు. తుంగతుర్తిలో జరిగే సభకు ఎంసీపీఐయూ జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్, రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్, సంకినేని వెంకటేశ్వరరావు, వామపక్ష పార్టీల నాయకులు హాజరవుతున్నారని తెలిపారు.

తుంగతుర్తి : ఈ నెల 9న భీంరెడ్డి నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా తుంగతుర్తిలో స్థూపకావిష్కర సభ నిర్వహిస్తున్నట్లు ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వరికుప్పల వెంకన్న తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆయనతోపాటు షేక్ నజీర్, తదితరులు ఉన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని వైజంక్షన్‌లో ఈ నెల 9న భీంరెడ్డి నర్సింహారెడ్డి వర్ధంతి సభను నిర్వహిస్తున్నట్లు పూలే-అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపకుడు ఈదురు వీరపాపయ్య తెలిపారు. బుధవారం అర్వపల్లిలో విలేకరులతో మాట్లాడారు. ఈ సభకు కవులు, కళాకారులు, వివిధ పార్టీల నాయకులు హాజరుకానున్నారని చెప్పారు.

పాఠశాలల్లో వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభం



పెన్‌పహాడ్ : వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ గోపికృష్ణ



అర్వపల్లి : తిమ్మాపురంలో శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంఈఓ

పెన్‌పహాడ్ : విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ గోపికృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నకిరేకంటి రవి, పీడీ రవికుమార్, ఉపాధ్యాయులు సుదర్శన్, షబానా, రాములు పాల్గొన్నారు.

అర్వపల్లి : 6 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థుల కోసం 15 రోజుల పాటు ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ బి. బాలునాయక్ తెలిపారు. తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో క్రీడలతోపాటు టైలరింగ్, డ్యాన్స్, స్పోకెన్ ఇంగ్లిష్ తదితర కళలలో నిపుణుల చేత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ శిక్షణ ఉదయం 8 నుంచి 11 గంటల వరకు 3 గంటల పాటు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కుంభం ప్రభాకర్, పీడీ దాసయ్య, ఉపాధ్యాయులు రవీందర్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : వేసవిలో విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సమ్మర్ క్యాంపులను ఏర్పాటు చేస్తోందని ఎంఈఓ వాసం ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఈటూరు జెడ్పీహెచ్ఎస్‌లో వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ప్రాజెక్టు డైరెక్టర్, పీడీ చెగోని కృష్ణమూర్తి, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : విద్యార్థుల కోసం సమ్మర్ స్పెషల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏనుబాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏపూరు ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పి.ధారాసింగ్, ఏఎస్ఐ దస్తగిరి, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్ రెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్నాక్స్ అందజేత

మద్దిరాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు ఎంఈఓ రవికుమార్ బుధవారం స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు రద్దుచేయాలి

ఆత్మకూర్ (ఎస్) : కార్మికులను కట్టు బానిసత్వానికి గురిచేసే లక్ష్యంతో మతోన్మాద బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య డిమాండ్ చేశారు. మేడే వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల పరిధిలోని పాత సూర్యాపేట గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యుడు సామ నర్సిరెడ్డి, తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు చెరుకుపల్లి వీరయ్య, మండల అధ్యక్షుడు సూరారపు వెంకన్న, తలకొప్పుల ఎల్లయ్య, వసుపు మంగయ్య, పలసరాజు, ఎడవెల్లి నాగేందర్, సైదులు, నెమ్మాది ఎల్లయ్య, బొల్లెపాక ముత్తిలింగం తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు

నీటి సంరక్షణపై కళాజాత

నాగారం : నర్సింహులగూడెం ఆవాసం మాణిక్య తండాలో భూగర్భ జలాల సంరక్షణపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడారు. వేసవిలో ఎండల తీవ్రతకు భూగర్భ జలాలు అడుగంటిపోకుండా చెక్ డ్యాంలు, ఊరకుంటల సామర్థ్యం పెంచాలని, నీటిని పొదుపుగా వాడాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దావుల సతీష్, సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు పాల్గొన్నారు.